## మండల బిజెపి అధ్యక్షపదవి ఎవరిని వరించనుంది?

**యాచారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
యాచారంమండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షపదవి కోసం పదవీకాలం పూర్తికావడంతో పోటీ జరుగుతున్న సందర్భంగా ఎవరికివరిస్తుందా అని అందరూ అయోమయంలో వేచి ఉన్నారు. యాచారం మండలపరిధిలోని నందివనపర్తిగ్రామానికి చెందిన మాజీసర్పంచ్ విజయ్‌కుమార్ గట్టిపోటీ ఇస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో చిన్నవయసులో పెద్ద గ్రామపంచాయతీకి సర్పంచిగా బాధ్యతలుచేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఇబ్రహీంపట్నం ఎబివిపిలో కీలకబాధ్యతలు చేపట్టి, విద్యార్థులకువెంట ఉండి ఫీజు విషయంలో విద్యార్థుల సమస్యలపై నిరంతర శ్రమించినవ్యక్తిగా ఆయనకు మంచిగుర్తింపు ఉంది. గడచిన కాలంలో అందరు సమావేశమైన సందర్భంగా 70సభ్యత్వంగల సభ్యులు విజయకుమార్‌కు బలం చేకూర్చేలా ఓట్లు వేసినట్లు విశ్వసనీయ సమాచారం తెలుస్తుంది. మార్పు రావాలని ఇలాంటి యూత్ పనిచేస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుంది అని, ఇప్పటికీ పరిస్థితులు మారకపోతే పార్టీ మరింత విచ్ఛిన్నం ఆవుతుందని పార్టీపెద్దలు మరికొందరు తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తున్నారు.



# రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్

# వార్త

## కోర్టుకు హాజరుకానందుకు ఇద్దరిపై నాన్‌బెయిలబుల్ వారెంట్

-యాదిరెడ్డి, పద్మల రిమాండ్..జైలుకు తరలింపు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
ఒకేసులో ముద్దాయిలుగా ఉన్న ఇద్దరు కోర్టుకు హాజరుకాకుండా నిర్లక్ష్యం చేయడంతో న్యాయస్థానం నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీచేయడంతో ఇద్దరినీ రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పందిరి పరశురాం తెలిపారు. 2022 మే22న కుంటి అలీఫ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుమేరకు పాశం యాదిరెడ్డి, పాశం పద్మలపై క్రైమ్ నెం.397/2022 సెక్షన్ 341,324, ఆర్/డబ్ల్యు 34 ఐపిసి కింద కేసు నమోదుచేసి దర్యాప్తు పూర్తిచేసి చార్జ్‌షీట్ ఫైల్ చేశామని తెలిపారు. ఈకేసులో ముద్దాయిలుగా ఉన్న ఇద్దరు కూడా కోర్టు వాయిదాల ప్రకారం హాజరు కాకపోవడంతో మేడ్చల్-మల్కాజ్‌గిరి కోర్టు 5వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి శిరీష వారిద్దరిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. ఈమేరకు నిందితులు యాదిరెడ్డి, పద్మలను కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారని సిఐ పరశురాం పేర్కొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన శుభప్రద్‌పటేల్



మాజీ సిఎం కెసిఆర్‌తో శుభప్రద్‌పటేల్

**వికారాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను బిసి కమిషన్ మాజీసభ్యులు ఎన్.శుభప్రద్‌పటేల్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వికారాబాద్‌జిల్లాలోని రాజకీయాలకోసం చర్చించినట్లు శుభప్రద్ తెలిపారు. రానున్నరోజుల్లో బిఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమని, ప్రతి ఒక్కరు నిబ్బరంగా ఉండి పార్టీ పటిష్టతకు కృషిచేయాలని సూచించినట్లు తెలిపారు. ఆయనవెంట మాజీ జడ్పిటిసి విజయ్‌కుమార్ ఉన్నారు.

## పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వస్థలం పరిశీలన



ప్రభుత్వస్థలాన్ని పరిశీలిస్తున్న పాఠశాల అధికారులతో డిఈవో విజయకుమారి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాలను కొత్తగా ఏర్పాటు చేసేందుకు ఘట్‌కేసర్ మండలం ప్రతాపసింగారంలోని ప్రభుత్వ స్థలాన్ని గురువారం డిఈవో విజయకుమారితోపాటు అధికారులు పరిశీలించినట్లు తెలిపారు. పాఠశాలను ఏర్పాటు చేసేందుకు జవహర్ నవోదయ కన్‌స్ట్రక్షన్ జనరల్ మేనేజర్ జివి రెడ్డి, సిద్ధిపేట్ జిల్లా వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి తదితరులు ప్రతాపసింగారంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 378లోని స్థలాన్ని తహసీల్దార్ డిఎస్.రజిని చూపించినట్లు తెలిపారు. స్థల పరిశీలన పూర్తి అయిన తర్వాత పాఠశాల ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాల ప్రతినిధులు తెలిపారు. పాఠశాల అధికారులవెంట డిఈవోతో పాటు మండల తహసీల్దార్ డిఎస్.రజిని, మండల విద్యాధికారి శ్రీధర్ తదితరులున్నారు.

## అక్రమ కట్టడాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు



దేవరయాంజాల్ కోమటికుంటలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
తూంకుంట మున్సిపాల్టీపరిధిలోని దేవరయాంజాల్‌లో ఉన్న కోమటికుంటలో అక్రమకట్టడాలను (కన్వెన్షన్‌హాల్‌ను) హైడ్రా అధికారులు కూల్చివేశారు. గురువారం శామీర్‌పేటమండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లోని కోమటికుంట ఎఫ్‌టిఎల్‌పరిధిలో అక్రమంగా నిర్మాణాలు చేశారని హైడ్రా అధికారులకు స్థానికులనుంచి ఫిర్యాదులు అందటంతో హైడ్రా అధికారులబృందం సందర్శించి అక్రమకట్టడాలను కూల్చివేయటం జరిగిందని అధికారవర్గాలు పేర్కొన్నాయి. కోమటికుంట ఎఫ్‌టిఎల్‌పరిధిలో అక్రమకట్టడాలను చేపట్టారని ఫిర్యాదు అందటంతో హైడ్రా అధికారులు విచారణ చేపట్టి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేశారని ప్రకృతి రిసార్టులో కనెక్షన్స్ హాల్‌ను హైడ్రా అధికారులబృందం పర్యటించి కూల్చివేశారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాల్టీ అధికారులతో హైడ్రా అధికారులు విచారణ చేపట్టటం జరిగిందని అనుమతులు లేవని నిర్ధారణ కావటంతో వాటిని జెసిబిలతో, యంత్రాలతో వాటిని హైడ్రా అధికారులు, సిబ్బంది కూల్చివేసి నేలమట్టం చేశారు.

## జిల్లా గ్రంథాలయసంస్థ వార్షిక బడ్జెట్ ఆమోదం



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి పి.సురేశ్‌బాబు, తదితరుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రవేశ పెట్టిన 2025-2026 వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. మేడ్చల్‌జిల్లాలోని జిల్లా గ్రంథాలయసంస్థ కార్యాలయంలో వార్షికబడ్జెట్ సమావేశం జరిగింది. దీనిలో ప్రధానంగా జిల్లావ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీలలో 14శాఖా గ్రంథాలయాల మంజూరు గురించి, గ్రంథాలయ పన్ను 4కోట్ల రూపాయల వసూల్ చేయటానికి ప్రస్తుతం ఉన్న శాఖాగ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించటం, భవన నిర్మాణాల నిమిత్తం 15కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రతి మున్సిపాల్టీలలో 5పఠన మందిరాలను ఏర్పాటు చేసే విధంగా ఇందుకోసం కోటిరూపాయలు కేటాయించారు. ఇంకా వివిధపద్దులు కలిపి 20కోట్ల 88లక్షలరూపాయల వార్షికబడ్జెట్‌ను రూ.15లక్షల88వేల రూపాయల మిగులుబడ్జెట్‌తో ఆమోదించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రవేశపెట్టి ఆమోదించిన ఈబడ్జెట్‌ను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్‌కు పంపారు. ఈబడ్జెట్ సమావేశంలో చర్చించిన వివరాలను జిల్లా గ్రంథాలయ సంస్థ వారు వెల్లడించారు. ఈజిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమావేశంలో చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు సభ్యులు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.సురేశ్‌బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం..

### భూములిచ్చిన రైతులకు ఒకే దఫాలో నష్ట పరిహారం: జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



హాజరైన లగచర్ల రైతులు

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
పారిశ్రామికవాడకు భూములను ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు ఒకేదఫాలో నష్టపరిహారాన్ని అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశమందిరంలో పారిశ్రామికవాడ ఏర్పాటు కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల్ మండలం లగచర్ల గ్రామ రైతులతో కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామికవాడకు భూములను ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు చెక్కులరూపంలో నష్టపరిహారంతోపాటు అప్రూవ్ లేఅవుట్‌ప్రకారం ఇంటిస్థలాలను కేటాయించనున్నట్లు తెలిపారు. భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు, రైతులసూచనలపై జిల్లా స్థాయి సంప్రతింపులకమిటీ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. లగచర్లగ్రామంలోని సర్వేనంబర్ 102లో 36మంది రైతులకు సంబంధించిన 58ఎకరాల భూమి ఉందని, దీనిపై రైతులతో చర్చనిర్వహించి వారిసమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. ఈసర్వేనెంబర్ భూమిలో 5మంది రైతులు మరణించగా, వారివారసులు సోమవారం లోగా సమ్మతిపత్రాలను అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఎకరానికి రూ.20లక్షలు, ఎకరానికి 150గజాల ఇంటిస్థలంలో ఇందిరమ్మ ఇల్లు, అర్హతల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో అదనపుకలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, టిజిఐఐసి జోనల్‌మేనేజర్ ఓ.వి.టి.శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల తహసీల్దార్ కిషన్, లగచర్ల రైతులు పాల్గొన్నారు.

# టేకుల్‌కోడ్‌లో తాగునీటి ఎద్దడి

-బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

**కొడంగల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
కొడంగల్ మండల పరిధిలోని టేకుల్‌కోడ్‌లో తాగునీటి ఎద్దడి నెలకొంది. తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గురువారం గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతు గత 25 రోజులుగా గ్రామంలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై పలుమార్లు సంభందిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. వేసవి కాలం రాకముందే గ్రామంలో తాగునీటి సమస్య ఇలా ఉంటే ఇక వేసవి కాలంలో ఏ మేర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందోనని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి తాగునీటి సమస్యతో ప్రతి నిత్యం ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహిళల ఆందోలనతో స్పందించిన అధికారులు గ్రామంలో తాగునీటి ఇబ్బందులు నెలకొన్న కాలనీల్లో తాత్కాలితంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా చేశారు.



తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ మహిళల ఆందోళన

## హత్యకేసును ఛేదించిన షాబాద్ పోలీసులు



హత్య వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

**షాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
ఆభరణాల కోసం ఓమహిళను హత్యచేసిన కేసును షాబాద్ పోలీసులు ఛేదించారు. ఈసందర్భంగా గురువారం షాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, షాబాద్‌మండలం మన్మర్రిగ్రామానికి చెందిన జట్టని సత్యమ్మ(65) హత్యగావింపబడ్డ సంఘటన పాఠకులకు విదితమే. ఫరూఖ్ నగర్‌మండలం అయ్యవారిపల్లిగ్రామానికి చెందిన వత్యావత్ అనిల్‌కుమార్ తల్లి దండ్రులు చనిపోవడంతో తన అమ్మమ్మ ఊరైన కొందుర్గుమండలం కాస్లాబాద్ తండాలో ఇల్లుకట్టుకొని అక్కడే నివసిస్తున్నాడు. రెండు బొలెరో వాహనాల్లో పిడిఎస్ బియ్యం సరఫరాచేస్తూ పోలీసులకు పట్టుపడడంతో అతనిపై కేసు నమోదు అయింది. వాహనాలులేక జీవనోపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈనెల 8వ తేదీన అనిల్ తన (టిఎస్ 10ఇబి 5639) కారులో షాద్‌నగర్‌వైపు వస్తుండగా మార్గమధ్యంలోని అప్పరెడ్డిగూడాగ్రామానికి చెందిన బీబీ, జట్టని సత్యమ్మలు లింగారెడ్డిగూడా బస్టాప్‌వద్ద కారు లిఫ్ట్ అడిగి కారు ఎక్కారన్నారు. మధ్యలో మొగిలిగిద్దవద్ద బీబీ కారుదిగిపోయిందని, షాద్‌నగర్ కంటి ఆసుపత్రికి వెళుతున్న సత్యమ్మ కారులో అలానే వెళ్ళిందన్నారు. ఆమె ఒంటిపై ఉన్న నగలనుచూసి దురాశ కలిగిన అనిల్ రంగంపల్లి బస్‌స్టాప్ సమీపంలో ఎవరూలేని నిర్మానుష్య ప్రాంతంలో తీసుకువెళ్లి నగలు ఇవ్వమని కారులోనే ఆమెపై దాడిచేశాడు. స్పృహ కోల్పోయిన సత్యమ్మను ముళ్ళపొదల్లోకి ఈడ్చుకువెళ్లి రాయితో తలపై కొట్టిచంపాడు. మృతిచెందిందని నిర్ధారించుకున్న తర్వాత ఆమె ఒంటిపై ఉన్న అరకిలో వెండి ఆభరణాలు, ఐదు తులాల బంగారు ఆభరణాలు తీసుకొని పరారయ్యాడు. పరిసర ప్రాంతాల్లోని సిసి కెమెరా రికార్డులను పరిశీలించి కారునెంబర్ ఆధారంతో నిందితుడిని పోలీసులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా తానే నగలకోసం హత్యచేసినట్టు ఒప్పుకోవడంతో రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రమేష్‌నాయుడు, ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ముందు విద్యార్థిసంఘాల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న బిజెవైఎం, ఎబివిపి నాయకులు

**మేడ్చల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
ఫీజు చెల్లించలేదని అవమానించడంతో పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా గురువారం మేడ్చల్ లోని ఆపాఠశాలముందు బిజెవైఎం, ఎబివిపి, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాచేశారు. ఈసందర్భంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫీజుకోసం ప్రిన్సిపల్ వేధించడంతో మేడ్చల్‌లోని శ్రీచైతన్యపాఠశాలలో పదోతరగతి చదువుతున్న అఖిల బుధవారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన విదితమే. కాగా, అఖిలచావుకు కారణమైన ప్రిన్సిపల్, పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదుచేసి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ బిజెవైఎం,ఎబివిపి,ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల ముందు బైఠాయించి ధర్నాకు దిగారు. అంతే కాకుండా విద్యార్థిని కుటుంబానికి రూ.5కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. పాఠశాల ముందు గంటన్నర వరకు బైఠాయించి విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరినా, పాఠశాల యాజమాన్యం కనీసం స్పందించకపోవడంతో కోపోద్రిక్తులైన నాయకులు నినాదాలు చేస్తూ లోపలికి వెళ్లి ఫర్నిచర్‌ను ధ్వంసంచేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు వచ్చి సముదాయించి వారిని అక్కడ నుండి పంపించివేశారు. అనంతరం ఎంఈవో కార్యాలయానికి వెళ్లి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికారులకు ఎబివిపి, బిజెవైఎం నాయకులు మెమోరాండం సమర్పించారు. అదేవిధంగా ఖాళీ కుర్చీకి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి సమర్పించి అనంతరం మేడ్చల్ డిఈఓ, ఎంఈఓ కనబడుట లేదని, వారిని వెతికి పెట్టాలని పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈకార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజాహరినాథ్, బిజెవైఎం అధ్యక్షుడు కానుకంటివంశీవిజయ్, మాజీసర్పంచ్ మురళీధర్‌గుప్త, బిజెపినాయకులు కిషన్‌రావు, అంజనేయులు, శ్రీకాంత్, సుదాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణప్రియ, బాబుదాస్, సాయి, శోభారాణి, అనిత, రమేష్‌నాయక్, విజయ్, నర్సింగ్‌రావు, విష్ణు, ఎబివిపినాయకులు రాఘవరెడ్డి, అర్జున్, అవినాష్‌చారీ, మహేష్, శశాంక్, అభినవ్, సుమంత్‌గుప్త, ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, మండల కార్యదర్శి కిరణ్, నాయకులు సంపత్, ప్రసాద్, రాజేష్, చరణ్ సాయిరాం, శంకర్, శ్రీనివాస్, వెంకటేష్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భర్తను కడతేర్చిన భార్యకు రిమాండ్

**మేడ్చల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
వివాహేతర సంబందానికి అడ్డుగా ఉన్న భర్తను ప్రియుడితో కలిసి కడతేర్చిన భార్యను రిమాండ్ తరలించారు. మేడ్చల్ కిందిబస్తీలో ఈనెల 10వ తేదీన అనుమానస్పదస్థితిలో ఓవ్యక్తి మృతిచెందిన విషయం తెలిసిందే. పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులోభాగంగా మృతుడిభార్య తనప్రియుడితో కలిసి భర్తనే హతమార్చినట్లు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మెదక్‌జిల్లా ఎస్ కొడాపూర్ తండాకుచెందిన సునావత్ రమేష్(30) తనభార్య లలిత (28), పిల్లలతోకలిసి మేడ్చల్‌పట్టణంలో నివాసముంటున్నారు. కాగా మేడ్చల్‌లో కార్మికుడిగా పనిచేసుకుంటూ నివాసముంటున్న వికారాబాద్‌జిల్లా నీటూరినర్సాపూర్ గ్రామానికిచెందిన నర్సింహాతో లలితకు పరిచయం ఏర్పడి సన్నిహితంగా ఉంటున్నారు. లలిత తరచూ అతనితో ఫోన్‌లో మాట్లాతుతూ, కలుస్తూ ఉండటంతో భర్తరమేష్ మందలించి పలుమార్లు హెచ్చరించాడు. దీంతో తమ మధ్య అడ్డుగా ఉన్న భర్తను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని భావించిన భార్య పథకంపన్నింది. ఈనెల 9న రాత్రి రమేష్ మద్యంమత్తులో లలితతో గొడవకు దిగాడు. లలిత పథకం ప్రకారం అదేరోజురాత్రి 10.30గంటలకు ప్రియుడిని ఇంటికి పిలిచి 11గంటల సమయంలో ఇద్దరూ కలిసి రమేష్ మెడకు టవల్‌చుట్టి, గొంతునొక్కి అంతమొందించారు. అతనుచనిపోయాడని నిర్ధారించుకుని 10వతేదీతెల్లవారు జామున కిందిబస్తీలోని నిర్మానుష్య ప్రదేశంలో మృతదేహన్ని పారవేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులోభాగంగా భార్యను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెల్లడైంది. ఈమేరకు భార్య లలిత, అమె ప్రియుడు నర్సింహాపై కేసు నమోదుచేసి, వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు రిమాండ్‌కు తరలించారు.





రిమాండ్‌కు తరలించిన మృతునిభార్య లలిత, ప్రియుడు నర్సింహా

# రైతులకు అన్యాయం జరిగితే సహించం

-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
-కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
నందిగామ దళితరైతులు గత 18రోజులుగా తమకు న్యాయం చేయాలని తమభూములను అక్రమంగా దౌర్జన్యంతో ఆక్రమించుకున్న భూస్వాముల మీద చర్యలుతీసుకొని న్యాయం చేయాలని చేస్తున్న పోరాటానికి సిపిఐ మద్దతునిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. సిపిఐ రాష్ట్రకమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలుతో కలిసి గురువారం నందిగామ రైతులసమస్యలపై జిల్లాకలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ లంకాల నారాయణరెడ్డి నాడు భూదాన్ బోర్డుకు రాసిచ్చిన భూమిని నందిగామకు చెందిన దళిత పేదలకు ఐదు ఎకరాల చొప్పున ఆనాడు ఇచ్చారని, భూములను మేకగూడ గ్రామానికిచెందిన కె.నారాయణరెడ్డి కుటుంబానికి చెందిన వారు అక్రమంగా దౌర్జన్యం చేసి, తప్పుడు రికార్డులు తయారు చేసి ఆక్రమించుకోవడం దుర్మార్గమని వారు విమర్శించారు. పేదలకు ఇచ్చిన భూములను ఆక్రమించడం హేయమైన చర్య అని అన్నారు. పేదలకు అన్యాయంచేయాలని చూస్తే పోరాటాన్ని రాష్ట్రవ్యాపితం చేసి దోషులను కఠినంగా శిక్షించే వరకు సిపిఐ పోరాడుతుందని అన్నారు. చట్టబద్ధమైన చర్యలు తీసుకోకపోతే రైతులతో కలిసి అదే భూమిలో జెండాలు పాతి వారికి దక్కేవిధంగా భూపోరాటం నిర్వహిస్తామని, దీనికి ప్రభుత్వాధికారులు, ఇతర రాజకీయవేత్తలు దొంగలపక్షాన ఉంటారా లేక రైతులపక్షాన నిలబడతారా తెలుసుకోవాలని అన్నారు. కలెక్టర్‌ను కలవడంతో ఈసమస్య పరిష్కారంకాదని, భవిష్యత్తులో సంబంధిత రెవెన్యూమంత్రి అవసరమైతే ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతులు శ్రీను, వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.



జిల్లాకలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలను వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించి తెలంగాణ వాదులనే గెలిపించాలని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు అధ్యక్షతన కార్యవర్గం సమావేశమైంది. కా ంగ్రెస్, బిజెపిలు కల్లబొల్లి మాయ మాటలు చెప్పి ప్రజలను దోచుకుంటున్నాయని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని, తెలంగాణ వాదులను మాత్రమే గెలిపంచాలని కార్యవర్గం తీర్మానించింది. ఈ సందర్భంగా ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినినాయుడు జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## రోడ్డు భద్రతా అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

**-డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ**



రోడ్డు భద్రతా ర్యాలీ నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా అంశాలపై ప్రతి ఒక్కరిపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ, త్రి విద్యార్థులు, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విష్ణుప్రియ, కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి వేగం వద్దు ప్రాణం ముద్దు, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షించుకోవడం అనే నినాదంతో కళాశాల ఆవరణ నుంచి బయలుదేరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బండ్ల శ్రీధర్, శ్రీమతి వరలక్ష్మి విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కలిగించుటకు ఈ ర్యాలీ ఎంతో దోహదపడుతుందన్నారు. స్వప్న నూనె, వి. కుమార స్వామి, ప్రోగ్రాం ఆఫీసర్, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

## బిసి రిజర్వేషన్ల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**-చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ రమణ**

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు రిజర్వేషన్ లు 42 శాతం ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.రమణ హర్షం వ్యక్తం చేశారు. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 వరకు మరో అవకాశం ఇచ్చినందున అందరూ వారి సమాచారం ఇవ్వాలని, మార్చిలో జరగబోయే అసెంబ్లీ సమావేశంలో 42 శాతం ఇవ్వాలని తీర్మానం పెడతామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని అన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలని, సర్వే అయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు మరియు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి పై సమగ్ర సమాచారం రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. యం.వి.రమణ, రాష్ట్ర కన్వీనర్,

## ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ



విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ప్రారంభిస్తున్న కళాశాల నిర్వాహకులు

**చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా గురువారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లా కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కళాశాల డైరెక్టర్ డా విష్ణు ప్రియా, లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సృజన ప్రారంభించారు. జీబ్రా క్రాసింగ్ సిగ్నల్స్ పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్‌లను ఉపయోగించకూడదని, హెల్మెట్‌లను ధరించి వాహనాలను నడపాలని, సీటు బెల్టును విధిగా ధరించడంతో పాటు మత్తుపానీయాలను సేవించి వాహనాలను నడపరాదన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ల ప్రాముఖ్యతను వివరించారు. వేగం వద్దురా ప్రాణం ముద్దురా హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షించుకోవడం అనే నినాదం లో కళాశాల ప్రాంగణం మారుమోగిపోతుంది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కులగణన రీసర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలి

**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**


సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కులగణన రీసర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా సూచించారు. గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే విఫలం కావటంతో, ప్రజల నుండి వచ్చిన వ్యతిరేకతకు తలొగ్గి కులగణన రీసర్వే చేపడతామని ప్రకటించటం, ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టిన ఎమ్మినరేటర్లు సరిగా లేక పోవటం వల్ల తప్పులు దొర్లాయని పేర్కొనటంతో ప్రభుత్వం తన తప్పును పరోక్షంగా ఒప్పుకున్నట్లు అయిందని గుర్తు చేశారు. గత కులగణన సర్వేలో జరిగిన తప్పులు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సర్వేలో కుల సంఘాలకు, ప్రజా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. రీసర్వే నిర్ణీత గడువు పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే రీసర్వే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ముస్లిం బీసీలు, క్రిస్టియన్ బీసీలు, హిందూ బీసీలు అంటూ విడదీసి కుల మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కులగణన సర్వే ఖచ్చితమైనదని కాలం చెల్లిన కమ్యూనిస్టులు ఆనాడు కితాబిచ్చారని, ఈరోజు కులగణనలో తప్పులు దొర్లాయని ఒప్పుకుని, ప్రభుత్వమే రీసర్వే చేపడుతోందని, దీనిపై కమ్యూనిస్టుల వైఖరి తెలియచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## విదేశీయుల పట్ల ట్రంప్ చర్యలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన

**సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** అమెరికాలోని విదేశీయుల పట్ల ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వ చర్యలు అవమానసీయం, వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐపో ్స) తీవ్రంగా అగ్రహా వ్యక్త ం చేసింది. విదేశీయులు అమెరికాలో అక్రమంగా ఉంటూ పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నారని, వారి చేతులు, కాళ్లకు సంకెళ్ల వేసి సైనిక విమానంలో అవమానకర పద్దతిలో వారి దేశాలకు తిరిగి పంపించడాన్ని సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అమెరికా తీరును నిరసిస్తూ గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌పీస్ అవార్డు గ్రహీత, కె.యాదవరెడ్డి, ఐప్సో జాతీయ అధ్యక్ష వర్గ సభ్యుడు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వర్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు బోమ్మగాని ప్రభాకర్ తదతరులు పాల్గొని మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి అంతర్జాతీయ



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న కె.యాదవ్‌రెడ్డి, దిడ్డి సుధాకర్ తదితరులు

సమాజంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ తన సామ్రాజ్యవాద పెత్తం దారి విధానాలతోపాటు విదేశీయుల పట్ల అవమానకర పద్దతుల్లో వ్యవహరిస్తున్న తీరును మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలోఉమామహేశ్, జె.కె.శ్రీనివాస్, పోలగాని రవికిరణ్, కిరణ్, హసన్, నరేంద్రప్రసాద్, రజాక్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పేరుతో బిసిలను మరో సారి మోసగించొద్దు

**-పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి నిర్వహించాలి : కొండా దేవయ్య పటేల్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**
సర్వే పేరుతో మరో సారి బీసీలను మోసంగించాలని చూస్తే సహించమని, పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని బీసీ సాధికారత సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే బీసీల సంఖ్య తగ్గించిందని, ఆధార్, ఓటరు కార్డు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సంఖ్య కలిపి మొత్తం 4.25 కోట్ల జనాభా ఉండగా, తాజాగా విడుదల చేసిన కులగణన జాబితాలో కేవలం 3.64 కోట్లు ఉన్నట్లు పేర్కొనడంతోనే ప్రభుత్వ ద్వంద వైఖరి స్పష్టమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 80 శాతానికి పైగా బీసీలుంటే 46 శాతానికి తీసుకవచ్చారని, సుమారు 25 లక్షల మంది బీసీలను జనాభా లెక్కల నుంచి తొలగించారని ఆరోపించారు. మరో పది రోజుల్లో 3.1శాతం మిగిలిన కులగణన చేపడుతామని చెబుతున్నారని, అది సక్రమంగా నిర్వహిస్తారన్న నమ్మకం బీసీలకు లేదన్నారు. ఇప్పటికే విద్య, ఉద్యోగాల్లో తీవ్రంగా ఎంతో నష్టపోయామన్నారు. ఎస్సీ వర్గీకరణలో ఒక్క శాతం తగ్గితేనే మందకృష్ణ మాదిగ ఆందోళనకు తలొగ్గి ఇంటికి పిలిపించుకొని బుజ్జగించారని, 2కోట్లకు పైగా ఉన్న బీసీలు నష్టపోయామని ఆందోళన చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు. తమిళనాడు మాదిరిగా బీసీల రిజర్వేషన్లు పెంచి 9వ షెడ్యూల్లోకి చేర్చి చట్టబద్దత కల్పించాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేయాలని, ఢిల్లీని బీసీల తరపున అఖిలపక్ష కమిటీని తీసుకెళ్లాలన్నారు. మరో సారి బీసీలకు అన్యాయం చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల తడాకా చూపిస్తామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ హిందూ బీసీలు, ముస్లిం బీసీలంటూ కులగణనలో పేర్కొనడం అవివేకమని, అది రాజ్యాంగంలో లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాదామి భూమన్న యాదవ్, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, తెలంగాణ విట్టల్, బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి శంకర్, ఆరె కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చలపతి రావు, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పి.వాసు, బత్తుల సిద్దేశ్వర్, బేరి రాంచందర్ యాదవ్, మున్నూరు కాపు సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్వీ మహేందర్, నాయకులు పెరుక రమేశ్ పటేల్, జె. వెంకటేశ్వర్ రావు, వేల్పురి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.


ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న కొండా దేవయ్య పటేల్, గుజ్జసత్యం, మహేందర్ తదితరులు

## ఎసిపి శ్రీనివాస్‌ను కలిసిన నూతన ఎస్ఐ




**అత్తాపూర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు గురువారం రాజేంద్రనగర్ ఎసిపి కార్యాలయంలో ఎసిపి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ.....బాధ్యతగా విధులు నిర్వహిస్తూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులతో ఫ్రెండ్లీగా ఉండాలి అన్నారు.మంచి పని చేసి స్టేషన్ గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**అత్తాపూర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దుర్గానగర్‌లో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఉపాధ్యాయుల పాత్రను స్వయంగా నిర్వహిస్తూ విలక్షణమైన అనుభవాన్ని పొందారు. పిల్లలు అందరూ చక్కటి వేషధారణలో ఉపాధ్యాయులుగా మారి తమ విధులను నిర్వహించారు. ముఖ్యంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యన్. సుజాత మాట్లాడుతూ..నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రధానమైనది. ఉత్తమ పౌరులను తయారు చేయడం ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యం. ఒక ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తే, రేపటి తరానికి స్ఫూర్తి కలుగుతుంది," అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేశా

**-భగవత్ గూడలో కార్పొరేటర్ పర్యటన**



**అత్తాపూర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ పేర్కొన్నారు. గురువారం బుద్వేల్ భగవత్ గూడలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను కార్పొరేటర్‌కి వివరించడంతో వాటి సమస్యకు పరిష్కారం చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు రాజ్‌కుమార్ రాందాస్, సూర్యప్రకాష్ రెడ్డి, శ్రీనివాస, మధు, ప్రవీణ్, బాలరెడ్డి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో గత ఆరు రోజులుగా జరుగుతున్న శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిసాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా వేణుగోపాలస్వామికి చక్రతీర్థస్నానము, ఆరగింపు, తీర్థప్రసాదగోష్టి తదితర పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు అంబారిపేట వంశస్థుల ఆధ్వర్యంలో స్వామి, కళ్యాణం, రథోత్సవాలను వైభవంగా జరిపారు. వేదపండితులు, ఆలయ ధర్మకర్తలు గీతాజ్ఞానయజ్ఞ ం, బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఆచార్యులతో ఉపన్యాసములు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిణిగా ఉమాగౌరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిణిగా డాక్టర్ సి.ఉమాగౌరి నియమితులై బాధ్యతలు చేపట్టి జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగ వెళ్లి కలిశారు. గురువారం ఆమె మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ గౌతమ్‌ను ఛాంబర్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగ వెళ్లి కలిశారు. అయితే ఈ నెల 10వ తేదీన మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓగా డాక్టర్ సి.ఉమాగౌరి జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టినట్లు, మర్యాదపూర్వకంగ జిల్లా కలెక్టర్‌ను కలిసినట్లు నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి తెలిపారు. జిల్లా ప్రజలు ఆరోగ్యంగ ఉండటానికి, మెరుగైన ఆరోగ్య సేవలు అందించే విధంగ చూస్తానని డాక్టర్ సి.ఉమాగౌరి పేర్కొన్నారు. జిల్లాలోని ఆరోగ్యకేంద్రాలను, బస్తీదావాఖానాలను, పల్లె దావాఖానాలను క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు మెరుగైన వైద్యం, ఆరోగ్యసేవలు అందించే విధంగ చూస్తామన్నారు.

## వక్ఫ్ బోర్డు సీఈఓను సన్మానించిన పసియుద్దిన్

**శంషాబాద్. ఫిబ్రవరి 13. ప్రభాతవార్త :**
వక్ఫ్ బోర్డ్ సీఈవో మొహమ్మద్ అసదుల్లాను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సన్మానించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గురువారం ఆయన కార్యాలయానికి వెళ్లి శాలువా పూలమాలలతో సన్మానించారు. పసియోద్దీన్ తో పాటు హామీదుల్లా నగర్ హజరత్ సయ్యద్ అమానుల్లా షా ఖాదర్ దర్గా ముతా వలి. మహమ్మద్ మహబూబ్ తో కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు.

## నిరుద్యోగులకు జర్మనీలో బస్‌డ్రైవర్ ఉపాధి అవకాశాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
మేడ్చల్‌జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు టామ్‌కామ్(టిఓఎంసిఓఎం)(తెలంగాణ ఓవర్సీసీస్ మాన్పవర్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం) విదేశీ ఉద్యోగ అవకాశాలు జర్మనీలో బస్‌డ్రైవర్‌గా ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు మేడ్చల్‌జిల్లా ఉపాధికల్పన అధికారి ఎం. రాధిక పేర్కొన్నారు. టామ్‌కామ్ కంపెనీ వారు నెలవారి జీతం యూరో..2,400(సుమారు నెలకు 2లక్షల13వేలరూపాయలు) ప్రారంభ ఒప్పందంకాలం 2సంవత్సరాలు ఆతరువాత పనితీరు ఆధారంగా పునరుద్ధరణ ఉంటుందన్నారు. అర్హత వివరాలు పదవతరగతి లేదా అంతకంటే ఎక్కువ, వయస్సు 24నుంచి40సంవత్సరాల మధ్య ఉండాలని, లైసెన్స్ కనిష్ఠ 2ఏళ్ల హెవీమోటర్ వెహికిల్ లైసెన్స్ ఉండాలని, భాషాసామర్థ్యం ఇంగ్లీష్-ఫ్లూయెన్సీ అవసరం అన్నారు. సురక్షితమైన సమయపాలన, కస్టమర్-ఆధారిత ప్రయాణికుల రవాణాను నిర్ధారించుకొండి, టికెట్ విక్రయాలను నిర్వహించండి, షెడ్యూల్ చార్జీలతో ప్రయాణికులకు సహాయం చేయండి, బయలుదేరే ముందు వాహనం పరిస్థితిని తనిఖీ చేయండి, చార్జీల రాబడిని పరిష్కరించండి అని వివరించారు. జర్మనీ భాషాశిక్షణ (ఎ2స్థాయి వరకు) ఉంటుంది, పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. దరఖాస్తులు టామ్‌కామ్ జర్మనీవారికి పంపటానికి వివరాలకు సంప్రతించాల్సిన సెల్‌నెంబర్స్ 91 8125251408, 9440049645ను, 91 040-23342040లను ఫోన్‌లలో సంప్రతించవచ్చని జిల్లా ఉపాధికల్పన అధికారి ఎం.రాధిక సూచించారు.

## కలలు కన్నాడు. సాకారం చేస్తున్నాడు

**-నూతన ఆవిష్కరణలతో కందుకూరి విశాల్**





**హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః**
తాను ప్రయోజకుడిని అయితే సరిపోదు..నాలాంటి వారు అందరూ ప్రయోజకులు కావాలన్నది అతని ఆశయం. తల్లితండ్రులు అహర్నిశలు కష్టపడితే తప్ప పిల్లలను చదివించలేని పరిస్థితి.. కటుంబానికి భారం కాకుండా యువతను ప్రోత్సహించడం కోసం ఎంతో కృషి జరిపాడు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు అండగా నిలిచాడు. అతనే విశాల్. ఇంద్రారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకొని సాఫ్ట్‌వేర్ సంస్థను స్థాపించి తోటి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడు.
అమెరికాలో రెండు చేతులా వచ్చే సంపాదనను వదులుకొని పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు వీ అడెప్ట్ ఎనర్జీ పేరుతో సాఫ్ట్‌వేర్ సంస్థను ఏర్పాటు చేశాడు. జనహితమైన పరిశోధనలపై దృష్టిపెట్టి కొత్తకొత్త ఆలోచనలకు ప్రాణం పోస్తున్నారు. కేవలం 20ఏళ్ల వయసులోనే సొంతంగా సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించి అందరిచే శభాష్ అనిపించుకున్నాడు.కొత్తకొత్త ఐడీయాలకు పదును పెడుతూ మేకిన్ ఇండియాకు నిజరూపం ఇస్తున్నారు. కందుకూరి విశాల్‌కు యంత్రాలపై ప్రయోగాలు చేయడం అంటే ఎంతో ఆసక్తి.సామాన్యుడి జీవితంలో ఎంతో ప్రభావితం చేసే యంత్రాలు, పర్యావరణం, సోలార్, ఇంధనం రంగాల్లో అత్భుతమైన ప్రయోగాలు చేశాడు. హైడ్రాలిక్ అయిల్‌తో నడిచే కారు, పికో హైడ్రోపవర్ జనరేటర్, వాటర్ లిఫ్టింగ్, డ్యూయల్ మోడ్‌కారు, అడ్వాన్స్‌డ్ ఎయిర్‌కూలర్, ఏరో వాటర్ పంపింగ్ విండ్ వీల్ లాంటి ఆసక్తికరమైన ప్రాజెక్టులు తయారు చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు వారి ఆలోచన శక్తికి పదునుపెట్టారు. పేద ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకశక్తిని, వేథాశక్తిని వెలికి తీసేందుకు సహకరిస్తున్నారు.

**విశాల్ అభిప్రాయం..**
నాకు వచ్చిన, చేసిన, చేస్తున్న ప్రయోగాలలో, అవిష్కరణలలో నురుద్యోగ యువతీ, యువకులను భాగస్వాములుగా చేసుకోవడం, వారికి కూడా ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాను. ఇందుకోసమే వీ అడెప్ట్ ఎనర్జీ సంస్థను నెలకొల్పాను. నిరుపేదలకు తోచినంత సహాయం చేయాలని నిర్ణయించుకున్నాను, ఇంకా అనేక ప్రాజెక్టులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను..... కందుకూరి విశాల్

## నేటి నుంచి 3 రోజులు యోగా అభ్యాసంపై శిక్షణ

**సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
సైదాబాద్‌లోని ఆనంద్ మార్గ పాఠశాలలో ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు యోగా అభ్యాసం, వివిధ కార్యక్రమాలపై సదస్సు నిర్వహిస్తున్నామని ఆనంద్ మార్గ ఆశ్రమం ప్రముఖ ప్రచారక్ ఆచార్య సంపూర్ణానందస్వామి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు యోగా అభ్యాసంపై శిక్షణ ఉంటుందని, 10 గంటల నుంచి 12 వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు కోరిక, నిర్లప్తత, వ్యక్తీకరణ, ప్రతీక, నీటి సంరక్షణ, ప్రాథమిక విధులు, ప్రభాత సంగీతం, సామాజిక కార్యక్రమాలపై ప్రసంగాలు కొనసాగుతాయని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హనుమంత్ దివ్యాన్మేసానంద, విజయ్‌సింగ్, బిక్షపటేల్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి

**నేడు అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన ప్రదర్శనలు**

**సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ రిజర్వేషన్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా దళితులు అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేపట్టాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు, గౌరవ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ జాబితాలోని 57 కులాలకు రిజర్వేషన్ అవకాశాలు లేకుండా కా ంగ్రెస్ ప్రభుత్వం మేజారిటి దళిత కులాలకు అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. వర్గీకరణలో మాలలను తక్కువగా చూపించి కేవలం 5 శాతం మాత్రమే కేటాయించి మాలలకు తీవ్రంగా అన్యాయం చేశారని, జరిగిన అన్యాయంపైన, కోల్పోయిన రిజర్వేషన్ హక్కులపైన పెద్ద ఎత్తున పోరాటం, తిరుగుబాటు చేసి సాధించుకోకపోతే జాతికి బానిసత్వం తప్పదని వారు హెచ్చరించారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనా కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇందులో మాల సంఘాలు, దళిత బహుజన పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు

## కర్మేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డిపి మోజెస్‌కు ఘన సత్కారం


పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో డీపీ మోజెస్‌కు ఘన సత్కారం.

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
ప్రజలంతా శాంతిసంతోషాలతో సుభిక్షంగా శోభిల్లాలనే ఉద్దేశంతో నాలుగు దశాబ్దాలుగా తనవంతు సామాజిక, ఆధ్యాత్మిక సేవలను నిర్వహిస్తున్నట్లు కర్మేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డీపీ మోజెస్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని శాంతినగర్‌లో గత నాలుగు దశాబ్ధాలుగా సామాజిక, అధ్యాత్మిక సేవలను చేస్తున్న డీపీ మోజెస్‌ను గండిపేట్, హిమాయత్‌నగర్ మహాసభలలో భాగంగా పాస్టర్ వేదనాయకం, మెయినాబాద్ మండలంలోని ఉన్న పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కర్మేల్ మినిస్ట్రీస్‌వ్యవస్థాపకులు డీపీ మోజెస్ మాట్లాడుతూ.. నిరుపేదల ప్రజలను ఆదుకోవడంతో పాటు ఆధ్యాత్మికంగా ప్రజలను భక్తిమార్గంలో నడిపించేందుకు క్రమంలో తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయా పాస్టర్ల అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా సత్కరించటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవిడ్,పిలిప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌లోని అజిజాబాగ్ మజీద్ లైన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లాంఛనంగా ప్రారంభించారు. గురువారం ఉదయం స్థానిక కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డితో కలసి పనులను ప్రారంభించిన ఆయన పనులు వేగవంతం పూర్తి చేయాలని అధికారులను ఆదేసించారు. 22 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజల సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన


సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో సుమారు ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, మహేష్, బషీర్, ఖలీమ్, పుట్టం దేవి, రాజు, శ్రీను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాన్ విద్యా సంస్థలకు సిఐటిడి గ్లోబల్ ఎడ్యుకేషనల్ అవార్డు



రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న డాన్ విద్యా సంస్థల ఎండి వసీ ఉర్ రెహమాన్

**చార్మినార్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
పాతబస్తీలో పేద పిల్లలకు విద్యను అందిస్తున్న డాన్ విద్యా సంస్థలకు కౌన్సిల్ ఫర్ ఇండస్ట్రీయల్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ (సిఐటిడి) ఇండియా సంస్థ ఉత్తమ అవార్డును ప్రధానం చేసింది. నగరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాన్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వసీ ఉర్ రెహమాన్ సిఐటిడి గ్లోబుల్ ఎడ్యుకేషనల్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ (2025) అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాన్ విద్యా సంస్థల ఎండి వసీ ఉర్ రెహమాన్ మాట్లాడుతూ అనాథ సంస్థలతో కలిసి ఉచితంగా అనాథ పిల్లలకు డాన్ విద్యా సంస్థలు విద్యను అందిస్తున్నదని తెలిపారు.

## అనారోగ్యంతో టిపిసిసి కార్యదర్శి రుషికేశ్వర్ మృతి


నివాళులు అర్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి,

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** టిపిసిసి కార్యదర్శి గజ్జెల రుషికేశ్వర్(75) తీవ్ర అనారోగ్యంతో గురువారం రామ్ నగర్‌లోని అబ్బసాయి మన్షన్ అపార్ట్‌మెంట్‌లోని నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య శారద, కుమారులు రుషికేశ్వరరావు, అనీల్‌కుమార్ ఉన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో గత నాలుగు దశాబ్దాలుగా పనిచేస్తూ పార్టీలో పలు పదువులు నిర్వహించారు. ఆయన మృతి చెందిన సమాచారం అందుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిపిసిసి కార్యదర్శి జిఎన్.కేశవ్, మాజీ కార్పొరేటర్‌లు ఆర్.కల్పనాయాదవ్, కాంగ్రెస్ నాయకులు గజ్జెల సూర్యనారాయణ, దళిత సంఘాల నాయకులు గజ్జెల దయానంద్, నాగయ్య, రాగటి సత్యంతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. ఆయన అం త్యక్రియలు శుక్రవారం పన్నెండు గంటలకు బన్సీలాల్‌పేట శ్మశానవాటికలో జరుగుతాయని కుటుంబసభ్యులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన
### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి ఫిబ్రవరి 13: ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లోని అభివృద్ధి పనులకు గురువారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. మండలంలోని పడకల్ గ్రామంలో 20 లక్షలతో నిర్మించే మురుగు కాలువ పనులు, పాతకోట తండాలో 30 లక్షల రూపాయలతో అంగన్వాడి కేంద్రం ,కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చుక్కాపూర్ గ్రామం లోని 20 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులు 12 లక్షల రూపాయలతో అంగన్వాడి భవన నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో లోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మురుగు కాలువలు, బీటీ రోడ్ల నిర్మాణానికి పూనుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో పేద ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం లో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేసి ఇక్కడి రైతులకు తాగు, సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృతనిచ్చే ఎంతో పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అభివృద్ధి పనులకు అందరూ సహకరించి పార్టీలకతీతంగా మెలగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంల లో ఆమంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, డేవిడ్, రేన్ రెడ్డి, దాసరి యాదయ్య, రంగారెడ్డి, అంజయ్య గుప్త, రాజశేఖర్, రాజు నాయక్, సురేష్ పాల్గొన్నారు

## గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్
### మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను సన్మానిస్తున్న గిరిజనులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:** గిరిజనుల ఆరాధ్య దైవంగా, మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొందిన సేవాలాల్ మహరాజ్ జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయమని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం కడియాలకుంట తండాలోని సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆయనను శాలువాతో సత్కరించారు. సేవాలాల్ ఆధ్యాత్మిక సేవలో పాల్గొనడం ఆనందంగా ఉందని అంజయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, వీరేశం గుప్త, హరిగౌడ్, శంకర్, రెడ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలో ఎదగాలి,వ్యాపారంలో గెలవాలి
### బిఆర్ఎస్ యువ నాయకుడు రవీందర్ యాదవ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి13: షాద్‌నగర్ పట్టణంలో** నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ బావర్చి హోటల్‌ను మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకుడు శివశంకర్‌ను అభినందించారు. హోటల్ నిర్వహణకు సంబంధించి నాణ్యత అత్యంత ప్రధానమని, దానిని సాధించగలిగితే వ్యాపారంలో ఎదుగుతారని అన్నారు. యువకులు కొత్త ఆలోచనలతో ముందుకు సాగి వ్యాపారంలో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విఠల్, వెంకట్ రెడ్డి, దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీను, రాజేంద్ర గౌడ్, కుమార్ పాల్గొన్నారు.

## ఫార్మసిస్టుల సర్టిఫికేషన్ శిక్షణ తరగతుల నిర్వహణ



ఫార్మసిస్టుల సర్టిఫికేషన్ తరగతులకు హాజరైన విద్యార్థులతో అధ్యాపకులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త:** వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ ఫార్మసీ విభాగంలో గత మూడు రోజులుగా నమోదిత ఫార్మసిస్టుల సర్టిఫికేషన్ శిక్షణతరగతుల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ప్రామాణికత, నైపుణ్య వృద్ధి, అప్‌స్కిల్లింగ్ లక్ష్యంగా తరగతులు నిర్వహించినట్లు ప్రోగ్రాం కన్వీనర్ బాబా శంకర్ రావు తెలిపారు. ఈ తరగతుల్లో ఫార్మసిస్టుల నైపుణ్యాలను పెంచడం, వారి ఉపాధి అవకాశాలను విస్తరించడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా జీవశాస్త్ర రంగనైపుణ్య అభివృద్ధి మండలితో కలిసి నిర్వహించబడినట్లు పేర్కొన్నారు. మొదటి, రెండవ బ్యాచ్‌లో దాదాపు 40 మంది ఫార్మసిస్టులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వీరందరికి అతి తొందరలోనే సర్టిఫికేట్లు పంపిణీ చేస్తామని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బాబా శంకర్‌రావు, వసుధ భక్షి, వెంకటేశ్వర్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఘనంగా ఆంగ్లభాష దినోత్సవం



.సరోజిని నాయుడు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఉపాధ్యాయులు.

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి13, ప్రభావార్త :** బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష దినోత్సవం, జాతీయ మహిళా దినోత్సవంను ఎచ్ఎం మండల విద్యాధికారి హరిలాల్, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఫిబ్రవరి 13వ తేదిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీ నాయుడు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, వ్యాసరచన, స్పెల్ బీ, స్టోరీ టెల్లింగ్ వంటి పోటీలను ఇంగ్లీష్ భాష ఉపాధ్యాయులు నర్సిములు, సుశీల, శ్రావంతి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఎచ్ఎం ద్వార అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లయ్య, అనిల్‌కుమార్, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పథకాల అమలు

### రూ.1.47 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



కొందుర్గులో డప్పు వాయిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి13:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలోని రేగడి చిల్కమర్రి గ్రామంలో సీ.ఆర్.ఆర్ ఎస్సీ ప్లాన్స్ కింద రూ.15 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు, రూ.6లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు, ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా ఉత్తరాస్‌పల్లి గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.6లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముట్పూరు గ్రామంలో సీఆర్ఆర్ ఎస్సీ ప్లాన్ కింద రూ.7లక్షలతో సీసీ రోడ్డు, రూ.3 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. కొందుర్గు మండల కేంద్రంలో రూ.20 లక్షల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి, చిన్న ఎల్కిచర్ల గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద పది లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి, రూ.50 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చిన్న ఎల్కిచర్ల నుండి మొగిలిగిద్ద వరకు రోడ్డు పిర్మాణ పనులను ప్రారంభించారు.

గంగన్నగూడ గ్రామంలో రూ.41 లక్షల ఎఫ్‌డీఎఫ్ నిధులతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం వలన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వాగ్దానం చేసిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తామని, గ్రామాల్లో అభివృద్ధితో పాటు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రారంభించామని, మిగతా వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. రేగడి చిల్కమర్రి నుండి రామచంద్రాపురం వరకు బీటీ రోడ్డును కూడా తొందరలో మరమ్మతు పనులు మొదలుపెడతామని, అలాగే మధ్యలో కల్వర్టులకు సంబంధించి సుమారు మూడు రోట్ల వరకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. టేకులపల్లి బ్రిడ్జి, లాలాపేట బ్రిడ్జి, కొందుర్గు, ఉమ్మెంతాల రోడ్డు, ముఖ్యమైన రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుణమ్మకు బంజారాల వేవేల వందనాలు
### గిరిజనమోర్చ నాయకులు మోహన్‌సింగ్, లష్కర్ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి గిరిజన మోర్చ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :** బంజారాల మనోభావాలను అర్థం చేసుకొని పార్లమెంటులో సేవాలాల్ మహారాజ్ అంశాన్ని ప్రస్తావించిన పాలమూరు ఎంపీ డీకే అరుణకు వేవేల వందనాలని షాద్‌నగర్ బీజేపీ గిరిజన నాయకులు గిరిజన మోర్చ పార్లమెంటు కో కన్వీనర్ మోహన్ సింగ్, గిరిజన మోర్చ అసెంబ్లీ ఇంచార్జి లష్కర్ నాయక్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని మోహన్‌సింగ్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..ఇటీవల పార్లమెంటు సభలో ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జాతీయ పండగగా గుర్తించాలని, సేవాలాల్ చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలని పేర్కొనడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక సంవత్సరాలుగా బంజారాలను ఓటు బ్యాంకుగానే చూసిందని, భారతీయ జనతా పార్టీ సేవాలాల్ మహరాజ్‌కు ప్రత్యేక స్థానాన్ని ఇవ్వడం హర్షనీయమన్నారు. బంజారాలు అరరు ఎంపీ డీకే అరుణకు రుణపడి ఉంటారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, బాల్‌రెడ్డి, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, గోవింద్ నాయక్, జటావత్ సురేష్ నాయక్, కర్రెద్ల నరేందర్ రెడ్డి, కల్వకోలు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్లభాష దినోత్సవం




సరోజినీ నాయుడు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**దుద్యాల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా ఈ వేడుకలను ఉపాధ్యాయులు జరుపుకున్నారు. సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు ఇంగ్లీష్ పై పలుపోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు నర్సింలు, పిఈటి అనిల్ ఉపాధ్యాయులు ముస్తాక్ పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగులకు సాధారణ సెలవు ప్రకటించాలి -టిజియూఎస్ డిమాండ్

**దుద్యాల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని గిరిజన ఉద్యోగులందరికీ సాధారణ సెలవు ప్రకటించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం దుద్యాల శాఖ వారు డిమాండ్ చేశారు. గిరిజ ులు, బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15 సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలోని గిరిజన ఉద్యోగులనుదృష్టిలోఉంచుకొని ముఖ్యమంత్రి వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం దుద్యాల్ శాఖ అధ్యక్షులు వి రవి నాయక్, ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్ ప్రకటన ు విడుదల చేశారు.

## శివనామ స్మరణం..సర్వపాపహరణం



టిజియూఎస్ మండల శాఖ అధ్యక్షుడు వీ.రవినాయక్

**దుద్యాల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** శివనామ స్మరణం.. సర్వపాపహరణం. మండలపరిధిలోని హస్నాబాద్ గ్రామంలో శివ స్వాముల పడిపూజ గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బచ్చమోల్ల హ మంతు ఇంట్లో నిర్వహించిన పూజలో శివనామ స్మరణలు మారుమోగాయి. స్వామివారికి పంచామృతాభిషేకం, బిల్వాష్టం, శివాష్టకం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శివ స్వాముల భజన పాటలతో గ్రామంలో శివనామ స్మరణలు మారుమోగాయి. దీంతో గ్రామంలో భక్తి పరవశం నిండుకుంది. ఈ పూజకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది శివ స్వాములు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యేలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :** షాద్‌నగర్ నమస్తే తెలంగాణ జర్నలిస్టు కొండె కృష్ణ సోదరుడు, షాద్‌నగర్ ప్రొహిబిషనరి ఎస్ఐ రాఘవేందర్ వివాహ వేడుకకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మాజీ గిరిజన కార్పోరేషన్ చైర్మన్ వాల్యా నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, గిరిజన నేత మిట్టు నాయక్, జర్నలిస్టు సరాపు రమేష్, తదితరులు హాజరయ్యారు.

## ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన

**కొడంగల్, ఫిబ్రవరి 13ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. గురువారం కళాశాలలో నిర్వహించిన అవగాహనకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి, కళావాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ టి.రాంబాబు, రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఎచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి సోకే వివిధ కారణాలు, వ్యాధి రాకుండా తీసుకునే నివారణ పద్ధతుల గురించి విపులంగా వివరించారు. తాను పుట్టుకతోనే హెచ్ఐవి పాజిటివ్ అని హెచ్ఐవి సోకిన వ్యక్తులతో నివసించడం వల్ల హెచ్ఐవి సోకదని అమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి శాస్త్రీయబద్ధ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ డాక్టర్ సోమ్లాలతో పాటు కళాశాల అద్యాపకులు, అద్యాపకేతర బృంధం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ యువ నాయకులు



అధ్వర్యంలో నూతన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డికి ఘన సన్మానం

**మొయినాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు బిఆర్ఎస్ పార్టీలోని యువనాయకులు ఎండి రహూఫ్ ఆధ్వర్యంలో ఘణంగాఆయననివాసంలో సన్మాణించారు, ఆయనకు శాలువా, పూల మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాటాడుతూ గత సంవత్సరం నుండి బిఆర్ఎస్ పార్టీలో మొయినాబాద్ మండల అధ్యక్షుడు లేని లోటు అలాగే మిగిలిపోయిందని, ఎన్నో రోజులుగా మండల స్థాయిలోపార్టీనిబలోపేతం చేయడానికి నాయకుడు లేకపోవడంతో కార్యకర్తలో కొంత ఉత్సహం లేకుండాపోయింది, కాని గత మూడు రోజుల క్రితం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ చేతులమీదుగా కేతిరెడ్డిపల్లి గ్రామ దారెడ్డి వెంకట్‌రెడ్డి అన్నను పార్టీ మండల అధ్యక్షునిగా నియమించడం మండలంలో పార్టీనాయకుల్లో, కార్యకర్తల్లో నూతన ఉత్సహం వచ్చిందన్నారు, ఇప్పటి నుండి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసికట్టుగా పార్టీలో ఏకదాటిపైకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు, ఈ కార్యాక్రమంలోమండల యూత్ ప్రసిడెంట్ పూసల పరమేష్, మొయినాబాద్, శాబాద్ ప్రవీణ్, గునుగుర్తి దర్శన్ (చిన్న) గ్రామ అధ్యక్షులు అల్లుబాయ్, మాజి కోఆప్షన్ మెంబర్ బిలాల్, సందీఫ్, రాజ్‌కుమార్, అమీర్, షరీఫ్, అజీత్, ఖయూం, రవిపాల్, డేవిడ్, ఆసీఫ్, టిఆర్ఎస్‌కార్యాకర్తలు పాల్గొన్నారు

**మొత్కూపల్లి బిఆర్ఎస్‌నాయకులు వెంకట్‌రెడ్డికి సన్మాణం,**

మండలంలోని మొత్కూపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకులు గ్రామ మాజి ఉపసర్పంచ్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఓ ఫామ్‌హౌస్‌లో ఆయనను మర్యాదపూర్వకంగాకలిసినూతనంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన కేత్తిరెడ్డిపల్లి గ్రామ దారెడ్డి వెంకట్‌రెడ్డి ని ప్రత్యేకంగా సన్మాణించారు, అనంతరం వారు మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి అన్న మండల పార్టీ బాధ్యతలు తీసుకొని అందరిని కలుపు కుంటు వెలుతున్నారని నూతన అధ్యక్షుడికి మద్దతుగా ఉండి పార్టీ భలోపేతానికి, ఇంకా ప్రజా సమస్యల పై పోరాటంలో అండగా ఉంటామన్నారు, ఈ కార్యాక్రమంలో బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యాక్షుడు సునీల్, గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు పట్వారి, దేవరాజ్ తధితరులు పాల్గొన్నారు.



మొత్కూపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు దారెడ్డి వెంకట్ రెడ్డికి సన్మానం,

## సరోజిని నాయుడు గొప్ప కవయిత్రి
### ప్రధానోపాధ్యాయురాలు ఎన్,సునీత



మాట్లాడుతున్న హెచ్ఎం ఎన్.సునీత

**పెద్దేముల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** భారత కోకిలగా పిలవబడే సరోజిని నాయుడు గొప్ప కవయిత్రి అని జిహెచ్ఎం ఎన్.సునిత అన్నారు. గురువారం సరోజినినాయుడు జయంతిని పురస్కరించుకొని పెద్దేముల్ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్‌లో జయంతి వేడుకలతో పాటు ఆంగ్ల భాషదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సునీత మాట్లాడుతూ శ్రీమతి సరోజినినాయుడు కవయిత్రిగా, స్వాతంత్ర్య సమర యోధురాలిగా, రాజకీయవేత్తగా అందరికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఆంగ్ల ఉపాధ్యాయులు ద్యావరినరేందర్‌రెడ్డి, అప్పలనాయుడు, శిరీషాదేవి మాట్లాడుతూ విద్యార్థులుబాల్యదశనుంచే ఆంగ్లభాషలో పరిజ్ఞానం సాధించడానికి శ్రద్ధచూపాలని అన్నారు. దేశవిదేశాలలో ఉద్యోగ అవకాశాలు పొందా లంటే ఆంగ్లభాషలో తగిన పరిజ్ఞానం పొందాలని అన్నారు. ఆంగ్ల భాషలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటిలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, సంధ్యారాణి, శంకర్, రామలింగేశ్వర్‌రావు, నజీర్‌ఆహ్మద్, అనురాధ, రాధ, రవికుమార్, యాదగిరి, మధుసూధన్, జయశ్రీ, అనిత, కవిత, ప్రతిభ, సవిత పాల్గొన్నారు.

## కోరమోని కుటుంబాన్ని పరామర్శించిన
### మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :** షాద్‌నగర్ పట్టణంలోని సీఎస్‌కే విల్లాస్‌కు చెందిన నీరజ్ అనే 10వ తరగతి విద్యార్థి శాస్త్ర ప్రైవేటు పాఠశాల భవనంపై నుంచి పడి మృతి చెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన వారి ఇంటికి వెళ్లి నీరజ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థి తండ్రి షాద్‌నగర్ బీజేపీ పట్టణఅధ్యక్షుడుహరిభూషణ్‌నుఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మాజీ సర్పంచిని పరామర్శించిన బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్



చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ తో చంద్రశేఖర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి

**యాచారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సర్పంచిని బి.ఎన్.రెడ్డి రెస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం పరామర్శించారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిగురింత శ్రీనివాస్ రెడ్డి నాలుగు రోజుల క్రితం గున్‌గల్ గేటు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. అందులో కుటుంబ సభ్యులతో సహా ఉండడం వలన వారందరూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ వారిని చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డిలు అండగా నిలిచారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన నాయకులు
### శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్



మందకృష్ణ మాదిగకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**కుల్కచర్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం అని బ్లాక్ టు అధ్యక్షుడు కర్ర భరత్ కుమార్ అన్నారు. గురువారం మందకృష్ణ మాదిగ నివాసంలో ఆయన ు కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో శ్రమించి పోరాటం సాధించిన మందకృష్ణ మాదిగ అభినందనీయుడని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో పార్టీలకు అతీతంగా న్యాయ పోరాటం చేసి ఇరు పార్టీల ు ఒప్పించి ఘనత సాధించిన వ్యక్తి మందకృష్ణ అని వారు తెలిపారు. మాదిగల పోరాటం కోసం ఎమ్మార్పీఎస్ సాధించి అలుపెరుగని పోరాటం ద్వారా విజయం సాధ్యమైందని ఆ ఘనత ఒక మందకృష్ణకి చెందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్, పిఎసిన్మెన్ క కం మొగులయ్య, కుల్కచర్ల మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ తుప్పలు వెంకటేశం, గజ్జి లక్ష్మయ్య, ఎర్రం రాములు, పోలేపల్లి చంద్రయ్య, దళిత సంఘాల కార్యదర్శి గుండుమల నరసింహులు, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల మంజూరుపై హర్షం

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రైతు భరోసా నిధులను మంజూరు చేయడంతో ఎచ్ఎం వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వార రైతులకు అందిస్తున్న ఆర్థిక సహాయం ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ కడుతున్న వారికి అందించడంలేదని రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులకు రైతు భరోసా నిధులను అందించిన ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా సమాజనిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నందున ప్రభుత్వం ఇలాంటి ఆర్థిక సహాయాన్ని అందించడం న్యాయంగా భావించాలన్నారు. సీఎం నాయకత్వంలో రాష్ట్రంలోని ఉద్యోగులందరు మరింత ఉత్సహంగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈలో మెరిసిన ప్రభుత్వకళాశాల ఆణిముత్యం

**ఆమనగల్లు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**
ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి వ్యద్యావత్ విశాల్ జెఈఈ మెయిన్స్ ప్రవేశపరీక్షలో మెరిసాడు. మంగళవారం వెలువడిన మెయిన్స్ ఫలితాలలో విశాల్‌కు ఎన్టీఏస్కోరు 83.876 సాధించి అడ్వాన్స్ ప్రవేశపరీక్షకు అర్హతసాధించాడు. ప్రభుత్వకళాశాల్లో చదువుతూ అత్యుత్తమ ప్రతిభచాటి ప్రతిష్ఠాత్మకమైన జెఈఈ మెయిన్స్ లో మెరుగైన పర్సంటైల్‌ను సాధించడం అభినందనీయమని పలువురులు విశాల్‌ను కొనియాడారు. కాగా, బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మాధవరావు మెయిన్స్‌లో మంచిఫలితం సాధించిన విశాల్‌తోపాటు విద్యార్థి తల్లిదండ్రులు సరోజ, లక్ష్మణ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. అభినందించినవారిలో అధ్యాపక బృందం ఆకుల కృష్ణయ్య, గోపాల్, ఇతరసిబ్బంది ఉన్నారు.
చిరునవ్వులతో బతకాలి.

## వృద్ధులకు చేయూతను అందించిన సంస్థ

**షాద్‌నగర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
చిరునవ్వులతో బ్రతకాలి..చిరంజీవిగా బ్రతకాలి అంటూ కులమతాలకు అతీతంగా నిరుపేద అనాథవృద్ధులకు అండగా నిలుస్తున్న ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ సామాజిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. షాద్‌నగర్ పట్టణ కేంద్రంగా నడపబడుతున్న ఎఫ్‌సీఎన్ హోమ్‌లో గురువారం చుట్టుపక్కల గ్రామాలనుండి వచ్చిన 500మంది వృద్ధులకు ఎఫ్‌సీఎన్‌సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమస్‌రెడ్డి చిత్తా దంపతులు ఒక్కొక్కరికి రూ.1500 విలువైన దుస్తులు, దుప్పట్లు, స్వెట్టర్లు, మంకీ క్యాప్‌లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు మాట్లాడుతూ కుల, మత రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తున్నామని, షాద్‌నగర్ చుట్టుపక్కల ఎఫ్‌సీఎన్ చేపడుతున్న కార్యక్రమాల గురించి తెలియజేశారు. వృద్ధులకు వస్తువులు అందజేసినప్పుడు వారిముఖంలో కనిపించే చిరునవ్వ తమకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వృద్ధులకు ఎఫ్‌సీఎన్ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ సంస్కృతి పరిరక్షణకు బజరంగ్‌దళ్ పిలుపు

**-విదేశీ సంస్కృతి బదులుగా భారతీయ సంప్రదాయాలను పాటించండి**

**కొత్తూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
వాలెంటైన్స్‌డే బహిష్కరణకు బజరంగ్‌దళ్ పిలుపునిచ్చింది. కొత్తూర్ మండల బజరంగ్‌దళ్ సంయోజకుడు ఎర్రవెల్లి శివకుమార్‌చారి వాలెంటైన్స్ డేను వ్యతిరేకిస్తూ యువతకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరిబాధ్యత అని గుర్తుచేశారు. పాశ్చాత్య సంస్కృతిని ప్రోత్సహిస్తూ, ప్రేమపేరుతో అశ్లీలతను పెంపొందిస్తున్న కార్పొరేట్‌శక్తుల కుట్రలకు యువత బలికాకూడదని హెచ్చరించారు. అలాగే ఫిబ్రవరి 14ను ప్రేమికుల దినోత్సవంగా కాకుండా, పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన 40మందిజవాన్ల స్మరణార్థంగా వీరజవాన్ దివస్‌గా పాటించాలని సూచించారు. భారతీయతను కాపాడుకోవాలని, అనవసరమైన పాశ్చాత్య సంప్రదాయాలకు లోనుకాకూడదని యువతకు సూచించారు.

## సకాలంలో పనులు పూర్తి చేయాలి

**-ఎంపిడిఓ నరసింహులు**



ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ నరసింహులు

**ధారూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనం మరమ్మతుల కోసం నాలుగులక్షలు మంజూరయ్యాయని మండలాభివృద్ధి అధికారి నర్సింలు తెలిపారు. గురువారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన డాక్టర్ శాంతితో మాట్లాడారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయనతోపాటు ఎంపిఓ షఫీ ఉల్లాఖాన్, పంచాయతీరాజ్ ఏఈ సమీర్, కాంట్రాక్టర్ దావూద్, తదితరులు ఉన్నారు.

## కుక్ పోస్టుల భర్తీకి ఆహ్వానం

**పూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
పూడూరు మండలకేంద్రంలోని కెజిబివి పాఠశాలలో వంటచేయుటకు మహిళా హెడ్‌కుక్ పోస్టుతోపాటు 2అసిస్టెంట్ మహిళాకుక్‌పోస్టులను, ఎన్కెపల్లి ఆదర్శ పాఠశాలలో 1అసిస్టెంట్ మహిళా కుక్‌పోస్టును కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీచేస్తున్నట్లు ఎంపిడిఓ పాండు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారం ఇట్టి మెయిన్‌కుక్ పోస్టుకు 10వతరగతి విద్యార్హతతోపాటు ఎక్కువమందికి వంట వండగలిగే సామర్థ్యం ఉండాలని, అసిస్టెంట్‌కుక్ పోస్టులకు 7వతరగతి విద్యార్హత కలిగి ఉండాలని వివరించారు. ఈనెల 17వతేదీ ఉదయం 10గంటలకు పూడూరులోని కెజిబివి పాఠశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి నెలకు రూ.9750 వేతనం చెల్లించబడుతుందన్నారు. స్థానికులకు ప్రాధాన్యత ఇస్తామని ఆసక్తి కలిగిన అభ్యర్థులు సర్టిఫికెట్లతో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## షీటీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న షీటీమ్స్ సభ్యులు

**చౌడాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
వికారాబాద్‌జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాలతో కుల్కచర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చౌడాపూర్ మండలకేంద్రంలో జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో పరిగి డివిజన్ షీటీం సభ్యురాలు మనీషా, శోభారాణి సమావేశంలోపాల్గొని విద్యార్థినులకు షీటీమ్స్ పట్ల అవగాహన కల్పించారు. వారుమాట్లాడుతూ తెలంగాణ పోలీసుల విభాగంలో మహిళల భద్రత, రక్షణకోసం షీటీమ్స్ ఏర్పాటుచేసిందని, విద్యార్థినులపై, మహిళలపై వేధింపులు, అసభ్యకరమైన ప్రవర్తనలకు చట్టపరంగా శిక్షించేవిధంగా షీటీం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే డయల్ నెంబర్ 100,181లను సంప్రతించాలని, అదేవిధంగా బాల్య వివాహాలు నేరమని, వాటిని నిరోధించడానికి కృషి చేస్తామన్నారు. బాల్య వివాహాలు అరికట్టడానికి 1098కి కాల్‌చేయాలన్నారు. ఈకార్యక్రమంలో షీటీమ్స్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి, పాఠశాల చైర్మన్‌అలవేలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 14న వీరజవాన్ల దివస్

**షాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 14న వీరజవాన్ల దివస్‌గా జరుపుకుందామని బజరంగదళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 14 అనేది విదేశీయుల విషసంస్కృతి అని, విదేశీ సంస్కృతిపై యువత మోజు పడవద్దన్నారు. ఫిబ్రవరి 14న దేశంకోసం 40మంది వీర జవాన్లు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎవరూ ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకోవాలని విచ్చలవిడిగా తిరిగితే బజరంగదళ్ తగినబుద్ధి చెబుతుందని కన్వీనర్ గూడెం రమేష్ హెచ్చరించారు.

# ఈ నెల 18న కెటిఆర్ ఆమనగల్లుకు రాక

**ఆమనగల్లు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:**
బారాస కార్యనిర్వహక అధ్యక్షుడు కెటిఆర్ ఫిబ్రవరి 18న ఆమనగల్లులో జరిగే రైతుదీక్షకు రానున్నట్లు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని మాడ్గుల రహదారి సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రైతుదీక్షలో ఆయన పాల్గొంటున్నట్లు యాదవ్ వివరించారు. మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ ఉపాధ్యక్షులు ఉప్పల వెంకటేశ్ గుప్త, డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, సర్పంచులసంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ జడ్పిటిసిలు అనురాధపత్యానాయక్, జర్పుల దశరథ్‌నాయక్, మార్కెట్‌కమిటీ మాజీచైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి బుధవారం జైపాల్‌యాదవ్ సభాస్థలి నిర్వహణతీరును పరిశీలించారు. కెటిఆర్ రాక పురస్కరించుకుని జనసమీకరణతోపాటు సభ విజయవంతానికి అవలంబించవలసిన దానిపై పార్టీ శ్రేణులతో చర్చించారు. కాగా ఫిబ్రవరి13న ఆమనగల్లు పట్టణంలో రైతుదీక్ష నిర్వహణకు పోలీస్‌శాఖ అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి నేనావత్ పత్యానాయక్ అనుమతి నిరాకరణపై సవాలుచేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. వాదనల తరువాత హైకోర్టు షరతులతో కూడిన అనుమతి ఇస్తూ రైతుదీక్ష నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో బారాసపార్టీ ఫిబ్రవరి 18న ఆమనగల్లులో రైతుదీక్ష సన్నాహాలు చేసుకుంటున్నారు. కార్యక్రమంలో భారాస నేతలు పత్యానాయక్, సయ్యద్‌ఖలీల్, గుత్తి బాలస్వామి, లచ్చిరాంనాయక్, రమేశ్‌నాయక్, వద్దె వెంకటేశ్, వరికుప్పల గణేశ్, వస్పుల సాయిలు, జంతుక యాదయ్య, చలిచీమల సతీష్, శివకుమార్, హేమ్లానాయక్, గణేశ్‌నాయక్, శివ, సైదులుగౌడ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.


సభాస్థలిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

# మనది మంగళవారం.. మందిది సోమవారమా..?

**-టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**
**-పార్టీ ఫిరాయింపులపై కెసిఆర్, కెటిఆర్ వైఖరి హాస్యాస్పదం**
**-ప్రతిపక్షాల ఉనికిని ప్రశ్నార్థకం చేసింది కెసిఆరే**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతున్న తండ్రీకొడుకులు కెసిఆర్, కెటిఆర్‌లు మనది మంగళవారం.. మందిది సోమవారం అన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఘాటువిమర్శలుచేశారు. గురువారం బక్కని నర్సింహులు పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులపై తండ్రీకొడుకులు కెసిఆర్, కెటిఆర్‌లు మొసలికన్నీళ్లు కారుస్తున్నారని విమర్శించారు. టిడిపి ఎమ్మెల్యే తలసానిని మంత్రిగా చేసినప్పుడు కెసిఆర్‌ను ఎందుకు కెటిఆర్ నిలదీయలేదని, గతంలో టిడిపి ఎమ్మెల్యేలను బిఆర్‌ఎస్‌పార్టీలో చేర్చుకున్నప్పుడు ఈవాస్తవాలు గుర్తుకురాలేదా..? అని ప్రశ్నించారు. 2019లో 12మందికాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు ప్రజాస్వామ్యం ఎటుపోయిందో కెసిఆర్, కెటిఆర్‌లు చెప్పాలన్నారు. అధికారమదంతో ప్రతిపక్షహోదా సైతం లేకుండా అప్పటి శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్కకు అన్యాయంచేయడం ఎవరూ మర్చిపోలేదని గుర్తు చేశారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కనీసం శాసనసభలో దళితుడిని శాసనసభాపక్ష నేతగా కూడా చూడలేకపోయారని బక్కని నర్సింహులు ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపులపై నేడు వేదాలు వల్లిస్తుండడం హాస్యాస్పదమని అన్నారు. మనం చేసే పనులే మనల్ని వెంటాడుతాయని ఇది తథ్యమని అన్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని అన్నారు. ప్రతిపక్షం ఒక బాధ్యతాయుతంగా ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, అలాంటి ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే విధంగా కెసిఆర్, కెటిఆర్‌లు వ్యవహరించినతీరు గతంలో అందరు గమనించారని అన్నారు. ఆనాడు ఇలాంటి క్షమించరాని పొరపాట్లు చేయకపోయి ఉంటే ఈనాడు కెసిఆర్ పార్టీకి కూడా ఈగతి పట్టేదికాదని అన్నారు. రాజకీయాల్లో ఎల్లప్పుడూ విలువలు పాటించాలని గుర్తుచేశారు. తెలంగాణలో టిడిపి అసలు ఉండకూడదని ఒక దుర్మార్గమైన బుద్ధితో ఆనాడు కెసిఆర్ టిడిపి ఎమ్మెల్యేలను తనపార్టీలో కలుపుకొని రాజకీయాల్లో దుర్మార్గమైన నూతనపద్ధతులకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. చేసిన దుర్మార్గాలే మళ్లీ కెసిఆర్‌ను వెంటాడుతుంటే ఇప్పుడు పెడబొబ్బలు పెట్టడం కెసిఆర్‌కు తగదని హితవు పలికారు. మనకు ఓ న్యాయం.. మందికి మరో న్యాయం ఉండకూడదని అందరికీ ఒకే న్యాయం ఉండాలని బక్కని నర్సింహులు స్పష్టంచేశారు. ఈసమాజంలో అధికారం ఎవరికీ శాశ్వతంకాదని, అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని దుర్మార్గమైన చర్యలుచేపడితే తిరిగి వాటిఫలితాలను భవిష్యత్తులో అనుభవించక తప్పదని బక్కని హెచ్చరించారు.

# విద్యాబోధనలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

**కొడంగల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయులు అసాధారణమైన బోధనానైపుణ్యాలను ప్రదర్శిస్తూ, విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం భావాలను అందించడానికి వినూత్నమైన, ఆకర్షణీయమైన పద్ధతులను ఉపయోగిస్తున్నారని ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్‌ఎల్‌ఎన్) స్టేట్ టీం సభ్యులు జె.షార్లెట్, మండల నోడల్ అధికారి నారాయణ తదితరులు అన్నారు.

గురువారం మండలపరిధిలోని హుస్సేన్‌పూర్ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధనా ఫలితం చాలా సానుకూలంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య ప్రదర్శించిన బోధనాప్రమాణాలు బృందాన్ని పూర్తిగా ఆకట్టుకునేలాచేశాయి. విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం భావనలను అందించడానికి వినూత్నమైన, ఆకర్షణీయమైన పద్ధతులను ఉపయోగిస్తున్నారని పరిశీలనబృందం గుర్తించింది.

అధిక నాణ్యతావిద్యను అందించడంలో సిబ్బంది అంకితభావం, ఉత్సాహం, నిబద్ధతను బృందం ప్రశంసించింది. హుస్సేన్‌పూర్ ఎంపిపిఎస్ బోధనా ప్రమాణాలపై బృందం సంతృప్తిచెందడం అక్షరాస్యత, సంఖ్యాశాస్త్ర నైపుణ్యాలలో దృఢమైన పునాదిని అందించడానికి పాఠశాల చేస్తున్న ప్రయత్నాలను నొక్కిచెబుతుంది. ఈసానుకూల అంచనా పాఠశాలసిబ్బంది కృషి, వృత్తి నైపుణ్యానికి నిదర్శనమన్నారు. వారు సహాయం, సమగ్ర అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని బృందం తెలిపింది.

ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ స్టేట్ పాఠశాలసిబ్బంది విద్యార్థులకు అద్భుతమైన విద్యను అందించడంలో తన ప్రయత్నాలను కొనసాగించడానికి ప్రేరణాత్మక కారకంగా పనిచేసున్నారని ప్రశంసించారు.

**మండల ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరీస్ రాష్ట్ర బృందం**


మాట్లాడుతున్న స్టేట్ బృందం సభ్యులు

# రెండు గిరిజన కుటుంబాల భూవివాదం

**-20 ఏళ్ల క్రితం అమ్ముకొని మళ్లీ కబ్జాకు వస్తున్నారని మాజీవైస్‌ఎంపిపి భర్త ఫిర్యాదు**
**-తనకు ప్రాణహాని ఉన్నదని రక్షణ కల్పించాలని కోరిన మోహన్‌నాయక్**


ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్న దృశ్యం

**శంషాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
శంషాబాద్‌మండలంలోని మదనపల్లితండాకుచెందిన భూవివాదంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. రెండు కుటుంబాల మధ్యన గత ఆరునెలలుగా వివాదం కొనసాగుతుండగా గురువారం తెల్లవారుజామున ఒకుటుంబంవారు దౌర్జన్యంగా భూమిలోనికి ప్రవేశించి చెట్లను నరికివేసినట్లు బాధితుడు శంషాబాద్ మండలపరిషత్ మాజీవైస్‌ఎంపిపి నీల భర్త మోహన్‌రావు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మదనపల్లితండాకు చెందిన వ్యవసాయ భూములను తాను గతంలో కొందరువ్యక్తులనుండి ఖరీదుచేసి అక్కడ బోర్వెల్ తవ్వించడంతోపాటు వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు.

కాగా, తనభూమితో ఏ మాత్రం సంబంధంలేని మేకలబండ తండాకుచెందిన ఒకుటుంబ సభ్యులు 6, 7నెలలుగా తమను వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఆ కుటుంబ సభ్యులు గత 20 సంవత్సరాలుగా ముగ్గురు వ్యక్తులకు తమ భూములను విక్రయించుకున్నారని వారు విక్రయించిన సర్వే నంబర్లతో సంబంధంలేని తన భూముల వద్దకు వచ్చి వివాదం సృష్టిస్తున్నారని తెలిపారు. వీరు పదేపదే తమ పొలంపై తమపై దాడులకు పాల్పడుతున్నారని వారినుండి తమ కుటుంబానికి ప్రాణహాని ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. గురువారం ఇరువర్గాలు పొలం వద్ద మోహరించడంతో ఉద్రిక్తత నెలకొన్నది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల వారిని అక్కడ నుండి చెదరగొట్టారు.

# బిసి సంఘాలు చేస్తున్న ఉద్యమ ఫలితమే రీసర్వే

**-బిసి రిజర్వేషన్ల చట్టబద్ధత నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం**
**-సర్వేలో పాల్గొనని బిసి ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**


ఆర్ కృష్ణయ్యతో జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్

**తాండూరు టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
బిసిసంఘం సర్వే సిబ్బందికి సహకరిస్తుందని, జాతీయ బిసికార్యవర్గసభ్యులు రాజ్‌కుమార్ కందుకూరి రాష్ట్రంలో మరోసారి కులగణనసర్వే నిర్వహించాలని తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. గతవారం రాష్ట్రంలో జరిగిన కులగణన సర్వేను ప్రభుత్వం విడుదల చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో సర్వే జరగలేదని రాష్ట్రంలోని అనేక బిసిసంఘాలు మేధావులు నిరసన వ్యక్తంచేశారు. ముఖ్యంగా జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సర్వేను పూర్తిగా వ్యతిరేకిస్తూ రీసర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అందుకు అనుగుణంగా ఈనెల 16నుండి 28వరకు కులగణన సర్వే నిర్వహణకు ప్రభుత్వం అవకాశం కల్పించడం స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య,ఉద్యోగ,రాజకీయరంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధతకు మార్చ్ మొదటివారంలో అసెంబ్లీలో చట్టంచేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు కులగణనలో పాల్గొనని బిసిప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదుచేసే సర్వే సిబ్బందికి బిసిసంఘం పూర్తి సహకారం అందిస్తుందని రాజ్‌కుమార్ అన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

**ఆమనగల్లు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ స్కూల్ సమీపంలోని శ్రీసత్య హాస్పిటల్‌లో నేడు ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటుచేసినట్లు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. నగరానికిచెందిన మెడిసిటీ హాస్పిటల్‌తో కలిసి సంయుక్తంగా మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటలవరకు నిర్వహించే వైద్యశిబిరంలో జనరల్ ఫిజీషియన్‌తోపాటు స్త్రీవైద్య నిపుణులు హాజరుకానున్నారని శ్రీనివాస్‌గుప్త తెలిపారు. ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటున్న ప్రతిఒక్కరూ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 22మందికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు

**ధారూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని శుభం ఫంక్షన్‌హాల్లో తెలంగాణరాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశాలమేరకు కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షులు మాన్సింగ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి బాధితులకు గురువారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలపరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు 22సిఎంఆర్‌ఎఫ్‌చెక్కులను అందచేశామని, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నోకుటుంబాలకు రిలీఫ్‌ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాములు, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ అశోక్, మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు ముజఫర్, నాయకులు బాబాఖాన్, హరిచంద్ర, యూనస్ ఇబ్రహీం, గఫార్, పాండు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

**వికారాబాద్ రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
పదవతరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈవిషయం తెలుసుకున్న స్నేహితులు వారికుటుంబానికి ఆర్థికసహాయం అందజేసి మానవత్వాన్ని, స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని చాటారు. వివరాల్లోకి వెళితే..కొత్తగడి గ్రామానికిచెందిన శ్రీనివాస్ అనేయువకుడు ఈమధ్యనే ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. విషయం తెలుసుకున్న 2003-04 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు అందరు కలిసి ఎవరికి తోచినవిధంగా వారు డబ్బులు పోగేసి రూ.60 వేలు మృతుని భార్య భీమమ్మకు గురువారం అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఉన్న తమను ఆశ్రయిస్తే చేతనైన సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు వెంకటేశ్, లక్ష్మణ్, రాజు, సరోజ, భాగ్య, అనంత్ తదితరులు ఉన్నారు.

## మత్స్యకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ


గుర్తింపుకార్డులను అందజేస్తున్న జిల్లా మత్స్యకారులసంఘం చైర్మన్ మన్నె రాజు

**మేడ్చల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మత్స్యకారులకు గురువారం మత్స్యకారులసంఘం జిల్లా చైర్మన్ మన్నె రాజు గుర్తింపుకార్డులను అందజేశారు. ఈకార్డులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల సద్వినియోగానికి ఉపయోగపడుతాయని ఈసందర్భంగా జిల్లా చైర్మన్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఫిషరీష్ అధికారి సుకీర్తి, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ ముదిరాజ్, మత్స్యకారుల సంఘం మున్సిపల్ అధ్యక్షుడు హన్మంత్‌రావు, మత్స్యకారులు రమేష్, మోహన్, నాగరాజు, నవీన్, జంగం, బండారి సూరి, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాపరిషత్ పాఠశాలను తనిఖీచేసిన డిఈవో


మధ్యాహ్నభోజనంపై ఆరాతీస్తున్న డిఈవో విజయకుమారి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ కొర్రెముల జిల్లాపరిషత్ పాఠశాలను గురువారం డిఈవో విజయకుమారి సందర్శించి విద్యార్థుల విద్యాప్రమాణాలను పరిశీలించారు. కొర్రెములలోని జిల్లాపరిషత్ పాఠశాలను ఆకస్మికంగా డిఈవో సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యాప్రమాణాలపై ఆరాతీశారు. పాఠశాలలో మధ్యాహ్నభోజన అమలుతీరును అడిగితెలుసుకున్నారు. భోజనాలనాణ్యత తదితరవిషయాలు అడిగితెలుసు కున్నారు. పదవతరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రంవేళల్లో ప్రత్యేకక్లాసులు నిర్వహించాల్సిందిగా ఉపాధ్యాయులను ఆదేశించినట్లు తెలిపారు.

## ముగిసిన పిఎసిఎస్‌ల పదవీకాలం

**నందిగామ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థలకు సంబంధించి ఒక్కొక్కటిగా పదవీకాలం ముగుస్తుంది. ఇప్పటికే గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మున్సిపాలిటీల పదవికాలం ముగిసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ముందుగా ఎన్నికలు నిర్వహించి ఆతర్వాత గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిపేందుకు సన్నాహాలు చేస్తుంది. ఈనేపథ్యంలో పిఎసిఎస్ పాలకవర్గం పదవికాలం ఈనెల 15వ తేదీ ముగియనుంది. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమించిన ప్రభుత్వం పిఎసిఎస్‌లకు ప్రత్యేక అధికారులను నియమించే అవకాశాలుండగా, మరోపక్క పిఎసిఎస్‌ల పదవీకాలం పొడిగింపునకు పైరవీలు జరుగుతున్నట్లు సమాచారం.

## ఘనంగా విగ్రహప్రతిష్ఠాపన

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సినగర్‌లోని శ్రీవిశ్వేశ్వరగిరిక్షేత్రంలో విగ్రహప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. శ్రీరాజరాజేశ్వరీ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో 34వవార్షికబ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయంలో శ్రీమహాలక్ష్మి, మహాసరస్వతీ, ద్వారపాలకుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ధ్వజాఅవరోహణం, మహాపూర్ణాహుతి, తదితర పూజలు జరిగాయి. శ్రీవిశ్వేశ్వరగిరి పీఠాధిపతి శ్రీఆత్మానంద భారతీస్వామి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కన్నతండ్రిని చంపిన వ్యక్తికి జైలు

**షాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
మద్యం తాగొద్దన్నందుకు కన్నతండ్రిని కొట్టిచంపిన కుమారునికి జీవిత ఖైదు పడ్డట్లు షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతరెడ్డి తెలిపారు. షాబాద్ పోలీసుస్టేషన్ ఆవరణలో గురువారం విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ..షాబాద్ మండలపరిధిలోని దామరపల్లిగ్రామానికి చెందిన బోకుల వెంకటేష్‌ను మద్యంతాగొద్దని తండ్రి రామయ్య మందలించాడు. దీంతో తండ్రిపై కక్ష పెంచుకున్న వెంకటేష్ తేదీ 4/11/22లో కర్రతో కొట్టిచంపాడు. నిందితునిపై కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహించారు. వెంకటేష్‌పై నేరం రుజువుకావడంతో ఎల్బీనగర్ కోర్టు న్యాయమూర్తి కవిత నిందితునికి జీవితఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు.